

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

మంగళవారం 8 జూలై 2025 పేజీలు : 10

## సొంతగూటికి చేరిన ఉద్యమకారులు



జీవన్ రావు గంగా నరేందర్

నిజం నిలకడమీద తెలుస్తుంది

అధికార పార్టీని వీడిన.. తెలంగాణ ఉద్యమ బిడ్డలు

బిఆర్ఎస్ లోకి రావడం సంతోషం

మాజీ మంత్రివర్యులు హరీష్ రావు

## దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదిగి రాష్ట్రానికి ఖ్యాతి తీసుకురావాలి



దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదిగి రాష్ట్రానికి ఖ్యాతి తీసుకు రావాలని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, డైరీ, ఫిషరీస్, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి క్రీడాకారులకు సూచించారు. సోమవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి తోకలిసి హుస్నాబాద్ పట్టణంలోని మినీ స్టేడియంను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక క్రీడాకారులు, విద్యార్థులతో క్రీడా సౌకర్యాలపై మాట్లాడి క్రీడల అభివృద్ధికి ఏం కావాలో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మొదటి మంత్రివర్గ సమావేశంలోనే క్రీడ పాలసీని ప్రకటించి అంతర్జాతీయ స్థాయిలలో, ఒలంపిక్ గేమ్స్ లో రాష్ట్ర క్రీడాకారులు పథకాలు సాధించి రాష్ట్రానికి విశ్వవ్యాప్తంగా

రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, డైరీ, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

హుస్నాబాద్ లో జాతీయస్థాయి క్రీడాకారులు

క్రీడలలో దేశంలోనే హుస్నాబాద్ కు మంచి పేరు తీసుకురావాలి

క్రీడా సౌకర్యాలు మెరుగుపరచాలని మంత్రి శ్రీహరి కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్

## ఇందిరా మహిళా శక్తి స్వయం ఉపాధి పథకాలు విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



స్వయం సహాయ సంఘంలో మహిళలు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

త్వరలో మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ పంపండి.

గత ఏడూ కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించాలి

వ్యాపార అభివృద్ధికి కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు రావాలి

జిల్లా సమైక్య ప్రత్యేక సమావేశంలో కలెక్టర్

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో అన్యాయం

-సంగారెడ్డిలో భారీ భూ కుంభకోణం తప్పుడు పత్రాలతో ప్లాట్లు పంపిణీ



**సంగారెడ్డి, జులై 7, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :-అర్హత ఉన్నవారికి కాకుండా, నకిలీ ప్రమాణాలతో వ్యవస్థను మోసగించి గృహ స్థలాలు కేటాయించిన దారుణం సంగారెడ్డిలో వెలుగులోకి వచ్చింది. గత పదేళ్లుగా నిజాయితీగా మీడియా వృత్తిలో సేవలందిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందలేక పోతున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన అర్హతలు ఉన్నప్పటికీ, వారిని గౌరవించకుండా వ్యవస్థవే వారి హక్కులను హరిస్తోందని మీడియా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పుడు డాక్యుమెంట్లు, అబద్ధ నివేదికలు: కంది గ్రామంలో సర్వే నంబరు 616 భూమిని మీడియా భవనాల కోసం కేటాయించినట్టు పేరుతో, అర్హతలేని వ్యక్తులు భూములను పొందినట్లు సమాచారం. సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబరు 599 లో కూడా మాదిరిగానే తప్పుడు డాక్యుమెంట్లతో ప్లాట్లు పొందినట్టు తెలిసింది. నిబంధనలు పట్టించుకోకుండా స్థలాలు ఇవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల ప్రాశ్నికతపై అనుమానాలు: ఈ ప్రహసనంలో సంగారెడ్డి ఆర్డీవో, కంది ఎంపీడీఓ, ఎమ్మార్వోలు కూడా పాలుపంచుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. 2011 లోనే తెలంగాణ ఏర్పడినట్టు, కంది మండలం అప్పటినుంచే ఉందని తప్పుడు నివేదికలు తయారుచేసి, వాటిపై అధికార ముద్రలు వేశారని వర్కింగ్ జర్నలిస్టులు తెలిపారు. "ఎవరో లాభపడటానికే కుట్ర" కొందరిని సంతృప్తిపరిచేందుకు, లేదా లంచాల లాబీలకై, జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరించారని వాస్తవాలు వెల్లడిస్తున్నాయి. తెలంగాణ ఏర్పాటుకు ముందే జర్నలిస్టులుగా పనిచేశారంటూ నకిలీ గుర్తింపు పత్రాల ఆధారంగా ప్లాట్లు కేటాయించారని ఆరోపిస్తున్నారు. కలెక్టర్ దృష్టికి ఈ వివాదంపై స్పందించిన వర్కింగ్ జర్నలిస్టులు ఇటీవల సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ను కలిసి వినతిపత్రం అందజేశారు. అక్రమంగా కేటాయించిన స్థలాలపై విచారణ జరిపి, వాటినిరద్దు చేసి, నిజమైన అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే దీని కోసం వారు ఆందోళనలకైనా సిద్ధమేనని హెచ్చరిస్తున్నారు.

# సొంతగూటికి చేరిన ఉద్యమకారులు




జీవన్ రావు గంగా నరేందర్

నిజం నిలకడమీద తెలుస్తుంది

అధికార పార్టీని వీడిన.. తెలంగాణ ఉద్యమ బిడ్డలు

బిఆర్ఎస్ లోకి రావడం సంతోషం

మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు

**మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 07 :** మెదక్ నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పలువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్ హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు నాయకత్వంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రావు ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాల, రైల్వేస్టేషన్ తో పాటు ఘణపురం కాలువ ఆధునీకరణ వంటి అభివృద్ధి పనులు చేసిన ఘనత బి ఆర్ ఎస్ దే అన్నారు. రాబోయే ఎన్నికల్లో మెదక్ జడ్పీ మున్సిపాల్టీలో గులాబీ జెండా ఎగురుతుందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు దిమా వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా కళను నిజం చేసింది కేసిఆర్ అని హరీష్ రావు కొనియాడారు. తెలంగాణ భవన్ లో మెదక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్స్ పార్టీలో చేరికల సందర్భంగా ఆయన మాట్లాడారు. మెదక్ చాలా అద్భుతంగా అభివృద్ధి జరిగిందని ఆయన అన్నారు. జీవన్, గంగా నరేందర్ లు తిరిగి ఉద్యను పార్టీలోకి రావడం సంతోషకరంగా ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మెదక్ జిల్లా పరిషత్, మున్సిపాల్టీలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం అని అన్నారు. ఈ సమావేశంలో కేటీఆర్, పద్మాదేవేందర్ రెడ్డిలు మాట్లాడారు మలిదశ ఉద్యమకారుడు, రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గంగా నరేందర్ సొంత గూటిలో 400 మంది కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి తాను బి ఆర్ ఎస్ లో చేరారు. మాజీ మ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, కేటీఆర్, హరీష్ రావు సమక్షంలో హైదరాబాద్ తెలంగాణ భవన్లో గులాబీ కండువా కప్పుకోన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సి సుభాష్ రెడ్డి,కంఠా తిరుపతిరెడ్డి, మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి, మామిళ్ల ఆంజనేయులు, తదితరులు ఉన్నారు

## ఇందిరమ్మ గృహ నిర్మాణానికి బాసటగా ఎస్ హెచ్ జి గ్రూపులకు 12 కోట్లు మంజూరు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. .. పి ప్రావీణ్య, జిల్లా కలెక్టర్.



**సంగారెడ్డి , జిల్లా 7 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు మంజూరైన గృహాలను వేగవంతంగా పూర్తి చేయాలని పి .ప్రావిణ్య , జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ... పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో మంజూరైన ఇండ్లకు పది రోజుల లోపు గ్రౌండ్ పూర్తి చేయాలని కలెక్టర్, మండల పరిషత్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంజీరైన ప్రతి ఇంటికి ముగ్గు వేసి జియో ట్యాగ్ చేయాల్సిందిగా సూచించారు. జిల్లాలో మొత్తం 16559 ఇండ్లు కేటాయింపు జరగగా అందులో 14 529 ఇల్లు మంజూరయ్యాయి. ఇప్పటివరకు 5768 ఇండ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తయింది. వాటిలో 692 ఇళ్లకు బేస్మెంట్ పనులు పూర్తయ్యాయి. బేస్మెంట్ పూర్తి చేసిన 532 ఇందిర ఇళ్ల లబ్ధిదారులకు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం మహిళా స్వయం సహాయ సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 12 కోట్ల రూపాయలు విడుదలైనట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అధర్మ కలెక్టర్ చంద్రశేఖర్ గృహ నిర్మాణ శాఖ పీడి చలపతిరావు మండల పరిషత్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## లోయర్ మానేరు డ్యాం పరిసరాల్లో కార్యక్రమంలో మొక్కలు నాటిన మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

**కరీంనగర్ :** వన మహోత్సవంలో భాగంగా వాకింగ్ ట్రాక్ వద్ద 2 వేలకు పైగా మొక్కలు మహిళలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సాట్ చైర్మన్ శివసేన రెడ్డి,కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేంద్ర నగర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మన ప్రాంతమంతా పచ్చదనం తో కాలుష్య రహితంగా మంచి వాతావరణంలో ఉండాలంటే మొక్కలు నాటాలి. మనం పిల్లలని పెంచుకునే విధంగా మొక్కలను పెంచుకోవాలి. బర్త్ డే లకు, పెళ్లి రోజులకు, ప్రత్యేక రోజులకు మొక్కలు నాటాలి.

# రోడ్డు వెడల్పు పేరుతో ప్రజల జీవితాలు ఆగం చేయొద్దు

– సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్



**చేర్యాల జూలై7(ప్రజాజ్యోతి):** రోడ్డు వెడల్పు పేరుతో ప్రజల జీవితాలలో ఆగం చేయొద్దని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అన్నారు. అదనపు డ్రైనేజీ నిర్మాణం పేరుతో రోడ్డు వేయడానికి మార్కింగ్ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారులో జాతీయ రహదారిని నిర్బంధించి ఆందోళన చేపట్టారు. చేర్యాల ఎస్సై వేముల నవీన్ సంఘటన స్థలానికి చేరుకొని పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. న్యాయం జరిగేంత వరకు వెళ్లేది లేదని రోడ్డుపై బైఠాయించడంతో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్, యజమానుల సంఘం నాయకుడు అయిత సంపత్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారి కళ్యాణ్ చక్రవర్తికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత సంవత్సరం క్రితం సూర్యాపేట నుండి దుద్దెడ క్రాసింగ్ వరకు నిర్మించిన జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్డు మధ్యలో నుండి ఇరువైపులా 45 ఫీట్ల చొప్పున మార్కింగ్ చేసి రోడ్డు నిర్మాణంతో పాటు డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టారని, నాడు ఎంతో విలువైన షాపులు, ఇండ్లు, పార్కింగ్ స్థలం సైతం సర్వస్వం మున్సిపల్ అధికారులకు ఇంటి యజమానులుగా అన్ని విధాల సహకరించామని అన్నారు. సంవత్సరం క్రితమే డ్రైనేజీ, మిషన్ భగీరథ పైపు లైన్, టెలిఫోన్ వైరింగ్ తో పాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రోడ్డు పనులు పూర్తయ్యాయని భావించి రోడ్డు వెడల్పులో తొలగించగా మిగిలిన అసంపూర్తి నిర్మాణాలను ఎంతో కష్టపడి ఫైనాన్స్, అప్పులు తీసుకొచ్చి పునర్నిర్మించుకొని ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న క్రమంలో చేర్యాలలో ఇప్పటికే తాలూకాకేంద్రం, డివిజన్, పెద్ద మండలం కోల్పోయి వ్యాపారాలు సక్రమంగా నడవకపోవడంతో ఎంతోమంది తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నేడు సంవత్సరం గడిచిన తర్వాత మరో డ్రైనేజీ అవసరం లేకున్నా అదనంగా డ్రైనేజీ కాలువ నిర్మాణం పేరుతో మరో 5 ఫీట్లకు మార్కింగ్ పెట్టి కూల్చివేస్తామని భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. వెంటనే అదనపు డ్రైనేజీ కాలువ నిర్మాణం, విస్తరణ పనులను ఆపివేసి ఇంటి యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చేర్యాల పట్టణ ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంటి యజమానుల సంఘం నాయకులు శేరి బాలనారాయణ, కందుకూరి కృష్ణమూర్తి, తాళ్లపల్లి రమేష్, వీరబత్తిని రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, కందుకూరి శ్రీనివాస్, ఉప్పల చంద్రమౌళి, పెద్ది అంజయ్య, శేరి ప్రసాద్, సామల మహేందర్, తేరాల శంకర్,షాదుల్లా, మురళి గౌడ్, వీరికి సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతిరెడ్డి, యువజన సంఘం మండల నాయకుడు అరుట్ల లింగం, తదితరులు మద్దతు ప్రకటించారు.

# బస్వాపూర్‌లో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహణ



**కోహెడ, జూలై 07 (ప్రజా జ్యోతి)** కోహెడ మండలం బస్వాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవం జెండా ఆవిష్కరణతో ఘనంగా ప్రారంభమైంది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వ స్ఫూర్తిని స్మరించుకుంటూ, ఈ వేడుకలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ,నేడు సమాజంలో మాదిగలకు ఆత్మగౌరవం తెచ్చిన యోధుడు. ఆయన ఉద్యమం వల్లే మేం మనల్ని గౌరవంగా చూసే స్థితిలోకి వచ్చాం. ఈ సమాజంలో అన్ని వర్గాల దళితులకు ఆయన ఒక దీపస్తంభంలా నిలిచారు. మాదిగ రిజర్వేషన్ల కోసం గళమెత్తిన గొంతు మందకృష్ణ మాదిగ నాయకత్వం ఎప్పటికీ మాకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు.ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య మాట్లాడుతూ ,సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం అభినందనీయం. మాదిగ ఉద్యమ ఫలితంగా ఎన్నో మార్పులు వచ్చినా, ఇంకా సాధించాల్సిన న్యాయం చాలానే ఉంది. రాజకీయాల్లోనూ మాదిగలకు న్యాయ స్థానం రావాల్సిన అవసరం ఉంది అని తెలిపారు.జెండా ఆవిష్కరణ అనంతరం, గ్రామ ప్రజలకు న్యాయం కోసం ఐక్యతగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు మాంకాల అంజయ్య (మాజీ ఉప సర్పంచ్),మాంకాల శ్యామ్ (గ్రామ ఉపాధ్యక్షుడు),కనగండ్ల శంకర్,మాంకాల రమేష్,ఖాతా రామచంద్రం,మాంకాల ఎల్లయ్య (మాజీ మండల అధ్యక్షుడు),మాంకాల మోహన్ రావుపొన్నాల ఎల్లయ్య,మంకాల నితిన్,మాంకాల శ్రీకాంత్,పిడిశెట్టి రాజయ్య, మాంకాల రాజయ్య,కాత యాదగిరి,మరిపడిగా మొగిలి,మడిపడిగ ప్రశాంత్,చిట్యాల ఎల్లయ్య, మాంకాల సాయిలు,చింతకింది లింగం,గుండె కృష్ణ,మంద తిరుపతి,పొన్నాల అక్షయ్,మంద అరవింద్,మాంకాల యాదగిరి,చింతకింది రాజు మరియు గ్రామస్థాయి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్టిజన్ల సమస్యలపై ఛలో వరంగల్



**కొండపాక, జూలై 7(ప్రజా జ్యోతి) :** విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ కోసం టీవీఏసి – జేఏసీ రాష్ట్ర కమిటీ ఈ నెల 14 నుంచీ తలపెట్టిన నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని టీజీయుఈఈయు – సిఐటియు గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సిరినేని భూపతి రాజు పిలుపునిచ్చారు. కొండపాక మండలం మర్పడగ సబ్ స్టేషన్ లో సోమవారం జరిగిన ఉమ్మడి కొండపాక సెక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయడమే లక్ష్యంగా ఈ నెల 14 నుండి నిరవధిక సమ్మెకు టీవీఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ నెల 9 న ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ కోసం నిర్వహించే చలో వరంగల్ సభను విజయవంతం చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కోసం చేసే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపాక ఉమ్మడి సెక్షన్ నాయకులు బుచ్చిరెడ్డి, డివిజన్ జాయింట్ సెక్రటరీ రమేష్, డివిజన్ ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, జక్కుల మల్లేశం, మల్లేశం, హరీష్, పర్శ రాములు , కిష్టయ్య, బాలరాజు, బాల కొమురయ్య, స్వామి, రామాచారి, కనకరాజు, నరసింహ చారి, సాయిబాబు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం వలనే

వర్గీకరణ సాధించాం



**తొగుట జూలై07 (ప్రజా జ్యోతి):** 30 ఏళ్ల సుదీర్ఘ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటం వలన ఎస్సీ వర్గీకరణ సాధించామని అన్నారు. తొగుట మండల వెంకటరావుపేట గ్రామంలో నూతన కమిటీ వేసి గద్దెను నిర్మాణం చేసి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. గ్రామ అధ్యక్షుడు ఎర్రోళ్ల అర్జున్ మాట్లాడుతూ మంద పద్మశ్రీ మందకృష్ణ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం వలన ఎస్సీ వర్గీకరణ సాధించామని అలాగే ఇప్పుడు వర్గీకరణ ఫలాలు అందరికీ అందే వరకు కృషి చేస్తామని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ జన్మదిన వేడుకలు తొగుట మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. తదితర గ్రామాలలో గ్రామ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ జన్మదిన వేడుకలు అలాగే ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు అధికార ప్రతినిధి ఈదుగళ్ల కరుణాకర్ ఉపాధ్యక్షుడు కనకయ్య, గణేష్ ప్రధాన కార్యదర్శి భాస్కర్ కార్యదర్శి మల్లేశం బాబు, కోశాధికారి నరసింహులు ప్రచార కార్యదర్శి స్వామి శ్రీకాంత్ సలహాదారులు జంగాపల్లి ఆంజనేయులు కార్యవర్గ సభ్యులు స్వామి కోటి శ్రీనివాస్ యాదగిరి స్వామి నరేష్ నాగరాజు కుమార్ నాగరాజు వివిధ పార్టీ నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదిగి రాష్ట్రానికి ఖ్యాతి తీసుకు రావాలి

**రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, డైరీ, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**హుస్నాబాద్ లో జాతీయస్థాయి క్రీడాకారులు**

**క్రీడలలో దేశంలోనే హుస్నాబాద్ కు మంచి పేరు తీసుకురావాలి**

**క్రీడా సౌకర్యాలు మెరుగుపరచాలని మంత్రి శ్రీహరి కోరిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్, జూలై 07 (ప్రజా జ్యోతి):** దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదిగి రాష్ట్రానికి ఖ్యాతి తీసుకు రావాలని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, డైరీ, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి క్రీడాకారులకు సూచించారు. సోమవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి తోకలిసి హుస్నాబాద్ పట్టణంలోని మినీ స్టేడియంను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక క్రీడాకారులు, విద్యార్థులతో క్రీడా సౌకర్యాలపై మాట్లాడి క్రీడల అభివృద్ధికి ఏం కావాలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మొదటి మంత్రివర్గ సమావేశంలోనే క్రీడ పాలసీని ప్రకటించి అంతర్జాతీయ స్థాయిలలో, ఒలంపిక్ గేమ్స్ లో రాష్ట్ర క్రీడాకారులు పథకాలు సాధించి రాష్ట్రానికి విశ్వవ్యాప్తంగా పేరు తేవాలనే ఉద్దేశంతో క్రీడల అభివృద్ధికి 600 కోట్ల నుండి 700 కోట్ల రూపాయల బడ్జెట్లో పెట్టారని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారుల ఎదగడానికి సాధారణమైన కృషి సరిపోదని క్రీడలే శ్వాసగా భావించి నిరంతరం సాధన చేస్తేనే సాధ్యమవుతుందని క్రీడాకారులుగా ఎదగడానికి అవసరమైన మౌలిక వసతులను ప్రభుత్వ సమకూరుస్తుందని ఇష్టమైన క్రీడారంగాలలో 13, 14, 15 సంవత్సరాల నుండే కఠినంగా శ్రమిస్తే దేశం గర్వించదగ్గ క్రీడాకారులు ఎదుగుతారని తెలిపారు. హుస్నాబాద్ ప్రాంతంలో విద్యార్థులు, క్రీడాకారులు చాలా ఆసక్తిని కనపరుస్తున్నారని, సహచర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, క్రీడాకారుల ఆకాంక్ష మేరకు హుస్నాబాద్ లో స్విమ్మింగ్ పూల్ మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. అదేవిధంగా అన్ని పాఠశాలల్లో క్రికెట్, వాలీబాల్ తదితర అన్ని రకాల స్పోర్ట్స్ కిట్స్ ని అందిస్తామని తెలిపారు. హుస్నాబాద్ లో జాతీయస్థాయి క్రీడాకారులు: రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గ క్రీడలకు పెట్టింది పేరు అని హుస్నాబాద్ నుండి కబడ్డీ, ఖో-ఖో క్రీడలతో పాటు ఇతర క్రీడలలో రాష్ట్ర జాతీయ స్థాయిలో అనేక మంది క్రీడాకారులు ఎదగారాని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రతి గ్రామంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని దాన్ని స్థానిక విద్యార్థులు, యువకులు ఉపయోగించుకోవాలని అన్నారు. మిగతా రంగాలతో పాటు హుస్నాబాద్ క్రీడల్లో కూడా ముందు వరుసలో ఉండాలని, క్రీడాకారులు భవిష్యత్తులో అన్ని క్రీడల్లో హుస్నాబాద్ నుండి ప్రాతినిధ్యం వహించి హుస్నాబాద్ ను నెంబర్ వన్ గా నిలపాలని అన్నారు. అనేకమంది పిల్లలు ఈతల కొట్టడానికి వాగులు చెరువులోకి వెళ్లి మృత్యువాత పడుతున్నారని ఇలాంటి సంఘటనలు హుస్నాబాద్ ప్రాంతంలో జరగకుండా హుస్నాబాద్ స్టేడియంలో ఒక స్విమ్మింగ్ పూల్ ను మంజూరు చేయాలని, క్రీడా సౌకర్యాలను మెరుగుపరచాలని మంత్రి వర్యులు వాకిటి శ్రీహరిని కోరారు. హుస్నాబాద్ లో క్రీడా సౌకర్యాలు మెరుగయ్యాయి: రాష్ట్ర క్రీడాపాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి గతంతో పోలిస్తే ప్రతి నియోజకవర్గంలో క్రీడా సౌకర్యాలు మెరుగయ్యాయని, పిల్లలను చిన్ననాటి నుండే క్రీడలలో ఎంకరేజ్ చేస్తే భవిష్యత్తులో గొప్ప క్రీడాకారులుగా ఎదుగుతారని రాష్ట్ర క్రీడాపాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మినీ స్టేడియం ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి మరియు జిల్లా కలెక్టర్ లు వారి తల్లుల పేరు మీద మొక్కలు నాటి తల్లుల పేరు మీద మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉందని వన మహోత్సవం కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రజలందరూ వారి వారి తల్లుల పేరు మీద మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కబడ్డీ కోర్టులో కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని రాష్ట్ర మంత్రులు, క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ మరియు క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ సోనీ బాలాదేవిలు స్వయంగా కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కబడ్డీ కోర్టుకు 2 మ్యాట్లను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆర్డిఓ రామ్మూర్తి, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు చిత్తారి పద్మ రవీందర్ , పున్న లావణ్య సది, వల్లపు రాజు , మాజీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ అక్క శ్రీనివాస్ , బూరుగు కృష్ణ స్వామి, వి వి రమణ , కేశవన రమేష్ ,, దండి లక్ష్మి, నాయిని రజిత , జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో టెన్షన్

**వరంగల్ :** ములుగు జిల్లాలో టెన్షన్ టెన్షన్.. నెలకొంది. కాంగ్రెస్ లబ ఃఖీా వార్‌గా మారింది రమేష్ అనే యువకుడి ఆత్మహత్య. పోటాపోటికి నిరసనలకు పిలుపునిచ్చాయి ఇరుపార్టీలు. దీంతో స్థానికంగా టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇందిరమ్మ ఇంటి కోసం రమేష్ అనే వ్యక్తి సూసైడ్ చేసుకోవడం రాజకీయ దుమారం రేపుతున్నది. నేడు బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ఃఖీాను అడ్డుకునేందుకు చలోములుగుకు కాంగ్రెస్ పిలుపునిచ్చింది. నేడు మంత్రుల పర్యటనతో స్థానికంగా టెన్షన్ వాతావరణం నెలకింది. దీంతో పోలీసులు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ములుగు జిల్లా వ్యాప్తంగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నారు పోలీసులు. ఈ నెల 31వ తేదీ వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ాఖ శబరీష్ తెలిపారు. నిరసన కార్యక్రమాలు, ర్యాలీలు, ధర్నాల పై నిషేధం విధించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు ఉంటాయని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముందస్తుగా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ములుగుకు వచ్చే అన్ని దారులలో ప్రత్యేక పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు.కాగా, ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్కా రమేశ్ (29) హైదరాబాద్‌లో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాడు. ఇటీవల ఇంటికి వచ్చిన ఆయన, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలో తనపేరు లేకపోవడంపై మనస్థాపం చెందాడు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ హైమావతి



**హుస్నాబాద్, జూలై 07 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండల కేంద్రంలో సోమవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ తోకలిసి జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలన్నారు. స్టోర్ ను పరిశీలిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు మాత్రమే వాడాలని కాలం చెల్లిన పదార్థాలు వాడకూడని తెలిపారు. స్టాక్ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ప్రతి వంట విద్యార్థులకు రుచికరమైన అందించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల చదువు, భోజనం విషయంలో రాజు పడవద్దు అని విధుల్లో ఆలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదవాలని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి గట్టి పునాది అని సూచించారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం.



**రాయపోల్, జూలై 7 ప్రజా జ్యోతి:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రం రాయపోల్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ దుబ్బాక ఇన్చార్జి మైస రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి, సిద్దిపేట జిల్లా దిశా కమిటీ సభ్యులు భాగన్నగారి రవీందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ కోసం పోరాడుతూనే వికలాంగుల పెన్షన్, గుండె జబ్బులు ఉన్న పిల్లలకు ఉచితంగా ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు మందకృష్ణ ఆలోచనేనన్నారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 61వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బందారం సంతోష్, ప్రధాన కార్యదర్శి టెంకంపేట నర్సింలు, ముంగిసపల్లి తాజా మాజీ సర్పంచ్ రామొల్ల స్వామి,ప్రచార కార్యదర్శి కొన్నిటి రాజు, కోశాధికారి కొన్నింటి లక్ష్మణ్, అధికార ప్రతినిధి తుడుం ప్రశాంత్, నర్సింగారావు, గ్రామ అధ్యక్షులు తిప్పార శ్రీకాంత్, తుడుం ప్రకాష్, కూచిగారి మధు, మాసాన్ పల్లి కనుకయ్య,స్వామి, ఉషణగల్ల ఎల్లయ్య, లక్ష్మణ్,గుని కుమార్, దయ్యాల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో సమానత్వం స్థాపించడానికి యువత ముందుకు రావాలి..

- ఎమ్మార్పీఎస్ యూత్ లీడర్ వేల్పుల సురేష్

**కోహెడ, జూలై 07 (ప్రజా జ్యోతి)** సమాజంలో సమానత్వం స్థాపించడానికి యువత ముందుకు రావాలి.. అని ఎమ్మార్పీఎస్ యూత్ లీడర్ వేల్పుల సురేష్ అన్నారు.కోహెడ మండలం చెంచెల్ చెరువుపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవం మరియు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు యూత్ లీడర్ వేల్పుల సురేష్ పర్యవేక్షణలో ఏర్పాటవగా, చీఫ్ గెస్ట్‌గా గవ్వ వంశీధర్ రెడ్డి హాజరై కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.యూత్ లీడర్ వేల్పుల సురేష్ మాట్లాడుతూ , ఎమ్మార్పీఎస్ ఉద్యమం కొత్త తరం యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తోంది. మన హక్కుల కోసం నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉంది. సమాజంలో సమానత్వం స్థాపించడానికి యువత ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు.ఈ



కార్యక్రమంలో గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని, జెండా ఆవిష్కరణ, మంద కృష్ణ పోరాట చరిత్రపై సభలు, మరియు జన్మదినోత్సవ కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు.

# సముద్రాల గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించండి

: దళితుల డిమాండ్

**కోహెడ, జూలై 07 (ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని సముద్రాల గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని గ్రామ దళితులు, యువత, పెద్దలు స్పష్టమైన డిమాండ్ చేస్తున్నారు. 1954లో గ్రామ పంచాయతీ ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటి వరకు ఒక్కసారి కూడా ఎస్సీ రిజర్వేషన్ రావడం జరగలేదు. ఇది తీవ్ర అసమానతకు నిదర్శనమని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ పాలన చరిత్ర ఇలా సాగింది: 1954–1965: గోలి మల్లయ్య (జనరల్) 1965–1981: కాన్సెట్టి లింగయ్య (జనరల్) 1981–2001: గుండ భూమయ్య (జనరల్) 2001–2006: పిల్లి మాధవి (బీసీ మహిళ) 2006–2011: పిల్లి రాజయ్య (బీసీ జనరల్) 2011–2013: స్పెషల్ ఆఫీసర్ల పాలన 2013–2018: బొల్లం రవి (జనరల్) మృతితో పాటు ఉప సర్పంచ్ పంతంగి తిరుపతికి బాధ్యత,2018–2023: బొల్లం లత (ఏకగ్రీవం) పిల్లి మాధవి (బీసీ మహిళ)2023–2025: ప్రస్తుతం ఒకసారి కూడా అవకాశమివ్వకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని దళిత నాయకులు తెలిపారు. గ్రామంలో విస్తారంగా




ప్రజల నుంచి వినిపిస్తున్న మాట ఇదే ..ఈసారి అయినా మన గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ రావాలి...దళితులు, యువతీ-యువకులు, గ్రామ పెద్దలు కలిసి హుస్నాబాద్ శాసనసభ్యులు మరియు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.రొటేషన్ విధానంలో న్యాయం జరిగి, ఈ సారి సముద్రాల గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ అవకాశం కల్పించబడాలని దళిత నాయకులు కోరుతున్నారు.

# కులగణన సర్వే చేసిన ఎన్యుమరేటర్లకు పారితోషకం వెంటనే చెల్లించాలి

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్



**కల్హే ర్. 7.జూలై. ట ప్రజా జ్యోతి ఊ** ఈరోజు నారాయణఖేడ్ మండలంలోని టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలలను సందర్శించినైనది ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ గారు మాట్లాడుతూ గత సంవత్సరం, నవంబర్ 2024లో కులగణన సర్వే (సమగ్ర కుటుంబ సర్వే) చేసి 8 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పారితోషకం రాకపోవడం విచారకరం. కనుక సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఎనిమరేటర్లకు వెంటనే పారితోషకం చెల్లించాలని, అదేవిధంగా పి. ఆర్ సి.రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న లను విడుదల చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ క్లియర్ చేయాలని, గురుకులాలలో టైం టేబుల్ మార్చాలని, కేజీబీవి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం బేసిక్ పే ఇవ్వాలని, పర్యవేక్షణ కొరకు ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నారాయణఖేడ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు గంగమోహన్, టీఎస్ యుటిఎఫ్ నాయకులు మంగుబాయి,శోభ రాణి,శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ మండల నూతన ఎస్సై మానస ను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించిన బిజెపి నాయకులు



**రాయపోల్ జూలై 7 ప్రజా జ్యోతి** రాయపోల్ మండల పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ మానసను రాయపోల్ మండల బిజెపి నాయకులుమర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి అభినందనలు తెలిపడం జరిగిందని బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్ లో ఎస్సై మానసను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలంలో శాంతిభద్రతలు కాపాడటంలో నేరాలు నియంత్రణ చేయాలని, జిల్లాలో రాయపోల్ మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నీల స్వామి,నరేష్,శ్రీను గౌడ్, నామసాని స్వామి, షాదుల్లా, మల్లేశం,భాను తదితరులు పాల్గొన్నారు.

# రాయపోల్ ఎస్సైగా మానస బాధ్యతల స్వీకరణ.



**.రాయపోల్.జులై 07 ప్రజా జ్యోతి.** రాయపోల్ ఎస్ఐగా మానస సోమవారం రాయపోల్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన రఘుపతి బదిలీపై గజ్వేల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. తొగుట పోలీస్ స్టేషన్లో ట్రైనింగ్ ఎస్సైగా విధులు నిర్వహించిన మానస రాయపోల్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మానసను వివిధ పార్టీల నాయకులు. ప్రజాసంఘాల నాయకులు సన్మానించారు. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన మానస మాట్లాడుతూశాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు. చట్టాన్ని చేతులోకి తీసుకుంటే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శాంతి భద్రతల కోసం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు నాయకులు. ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న పోలీస్ స్టేషన్కు వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె పేర్కొన్నారు.

# జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ ఈ గా నారాయణ నాయక్ భాధ్యతలు

ఎస్ ఈ ని కలిసిన అధికారులు

మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 07: మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా నారాయణ నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ గా ఇదివరకు బాధ్యతలు నిర్వహించిన శంకర్ గత నెలలో ఉద్యోగ విరమణ చేశారు. ఈ మేరకు సోమవారం మెదక్ జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ)గా హైదరాబాద్లో విధులు నిర్వహిస్తున్న నారాయణ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో నారాయణ



నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ నారాయణ నాయక్ కు జిల్లాలోని విద్యుత్తు శాఖ డివిజనల్ ఇంజనీర్లు, ఏడీఈలు, ఏఈలు, అధికారులు, సిబ్బంది తదితరులు కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఈ నారాయణ నాయక్ మాట్లాడుతూ... మెదక్ జిల్లాకు రావడం ఆనందంగా ఉందని విద్యుత్తు శాఖకు సంబంధించి అధికారులు, సిబ్బంది, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డల పాలిట వరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం



ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

మెదక్ (ప్రజాజ్యోతి), 07 జూలై : 400 మందికి 04 కోట్ల రూపాయల కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ పథకానికి ఖర్చు చేశామనిపేద ప్రజల అభివృద్ధి సంక్షేమం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు స్పష్టం చేశారు. సోమవారం హవేలీ ఘన్పూర్ మండలం రైతు వేదికలో పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా చెక్కులు పంపిణీ 10 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి 18 నెలల్లో పూర్తి చేసి చూపిస్తున్నామన్నారు. ప్రజా పాలనకు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత నిస్తూ పేదింటి ఆడబిడ్డల పాలిట వరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం రోహిత్ రావు తెలిపారు. కార్యక్రమంలో హవేలిఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక, సంబంధిత ప్రజా ప్రతినిధులు ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ హవేలీ ఘన్పూర్ మండలంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీలో భాగంగా 25 కుటుంబాలకు 25 లక్షల 2900 రూపాయలు అందించడం జరిగిందన్నారు. పేదింటి ఆడబిడ్డలకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ఇంతకుముందు 10 ఏళ్ల క్రితం మైనంపల్లి హనుమంతరావు ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలను గత పాలకులు మేమే చేసినాము అని అబద్ధ మాటలతో కాలయాపన చేశారని , నియోజకవర్గంలో ప్రజలు ఎలా ఉన్నారు, ఏమి తింటున్నారు వారి యోగక్షేమాలు చూసే నాధుడే లేకుండా



ఉండే , అని అదేవిధంగా తెలంగాణను అప్పులు పాలు , ఆగం పట్టించిండ్రు, గత 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు రాలేదని, ఇండ్లు, దళిత బంధు పేరిట కాలాన్ని గడుపుతూ ప్రజా సంక్షేమమే మరిచితిరని ఎద్దేవా చేశారు. గత ముఖ్యమంత్రి మెదక్ నియోజకవర్గంలో ఏడుపాయల అమ్మ వారి టెంపుల్ కు ఒక్కసారి కూడా వచ్చిన పాపాన పోలేదని, మన ప్రజా ప్రభుత్వం ఏడుపాయల అమ్మవారి%శ్రీ% ఆలయం, మెదక్ చర్చి అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం, ఏర్పడి 18 నెలల్లోనే మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వేల కోట్ల రూపాయలు ప్రజల సేవా సంక్షేమ కార్యక్రమాలకు వెచ్చిస్తున్నారని, సన్న బియ్యం ఇస్తూనే రాష్ట్రవ్యాప్తంగా 25 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని చెప్పారు.రైతు భరోసా రైతు బీమా , సన్న బియ్యం, ఆర్టీసీ మహాలక్ష్మి పథకం పటిష్టంగా అమలు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల ఎస్ఐగా వేముల నవీన్ బాధ్యతల స్వీకరణ



చేర్యాల

జూలై 7(ప్రజాజ్యోతి):చేర్యాల ఎస్ఐగా వేముల నవీన్ సోమవారం పోలీస్ స్టేషన్లో బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఈ స్టేషన్లో ఎస్ఐగా విధులు నిర్వహించిన పి నీరేశ్ బదిలీపై సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి వెళ్లారు. అక్కన్నపేట పోలీస్ స్టేషన్లో ట్రైనీ ఎస్ఐగా విధులు నిర్వహించిన నవీన్ చేర్యాల ఎస్సైగా బదిలీపై వచ్చారు.

## రెవెన్యూ కార్యకలాపాలు పారదర్శకంగా నిర్వహించాలి

రికార్డుల భద్రత క్రమ పద్ధతిలో ఉండాలి

ప్రజా సమస్యలపై జవాబుదారితనం అవసరం

తహసిల్దార్ కార్యాలయాన్ని

ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్



కొల్చారం (ప్రజాజ్యోతి), 07 జూలై – రెవెన్యూ కార్యకలా పాలు పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కొల్చారం మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలిం చారు. మండలంలో భూ సర్వే రికార్డులు సర్వేపై ఆరా తీశారు. రికార్డు రూమ్ పరిశీలించి రికార్డులను భద్రపరిచే విధానం అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక రెవెన్యూ పాలన లక్ష్యంగా ప్రజలకు సుపరిపాలన అందించే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.భూ భారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆదేశించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత తహసిల్దార్ శ్రీనివాసాచారి,డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్, ఆర్ ఐ ప్రభాకర్, ఆపరేటర్ దేవేందర్ గౌడ్, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంకా దొరకని 8 మంది ఆచూకీ

హైదరాబాద్ : గాచి పరిశ్రమ లాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకూడదు. ఎక్కడి నుంచో పొట్టకూటి కోసం వచ్చిన కార్మికులు అగ్నికి ఆహుతి అయ్యారు. చెట్టంత మనిషిని, చివరికి మాంసం ముద్దలాగా ఓ చిన్న పెట్టెలో పెట్టి ఇస్తే ఆ కుటుంబ సభ్యుల ఆవేదన అంతా ఇంతా కాదు. సిగాచి ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన వారి వేదన మాటల్లో వర్ణించలేం. మరణించిన వారిని కడసారి చూసుకునే అవకాశమూ దక్కలేదని చాలా మంది తల్లడిల్లుతున్నారు. ఇప్పటి వరకు 42 మంది చనిపోయారని అధికారులు ప్రకటించారు. వీరిలో అత్యధికుల మృతదేహాలను వస్త్రాల్లో కట్టి ఇచ్చేశారు. ముఖాలనూ గుర్తుపట్టలేని పరిస్థితి ఉండటంతో.. అలాగే తీసుకెళ్లి అంత్యక్రియలు చేశారు. ఈ ప్రమాదంలో ఆచూకీ గల్లంతయిన తొమ్మిది మందికి సంబంధించి కేవలం ఎముకలు, ఇతరత్రా అవశేషాలు మాత్రమే దొరికాయి.

# ఇందిరా మహిళా శక్తి స్వయం ఉపాధి పథకాలు విజయవంతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి






పి. ప్రావీణ్య. జిల్లా కలెక్టర్.

స్వయం సహాయ సంఘంలో మహిళలు కనీసం పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.

త్వరలో మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ వంపండి.

గత ఏడా కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించాలి

వ్యాపార అభివృద్ధికి కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు రావాలి

జిల్లా సమైక్య ప్రత్యేక సమావేశంలో కలెక్టర్

**సంగారెడ్డి , జూలై 7 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** -ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాల్లో చేపట్టిన ఉపాధి పథకాలు విజయవంతంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లా మహిళ సమైక్య నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు ప్రత్యేక జిల్లా సమైక్య సమావేశానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. జిల్లాలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఇందిరా మహిళ క్యాంటీన్లు ,పెట్రోల్ పంపు , స్వయం ఉపాధి పథకాలు విజయవంతం అయ్యేలా చూడాల్సిన బాధ్యత జిల్లా మహిళా సమైక్య పై , గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఇందుకు మహిళా సమైక్య సభ్యులు కృషి చేయాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన వివిధ పథకాలపై ఈ సందర్భంగా సమీక్షించారు. కొత్త ఎంటర్ప్రైజెస్ లాంటి వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని మహిళలకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. వ్యాపారాల విజయవంతంగా నడిచేందుకు వ్యాపార మెలకువలు అందించడం జరుగుతుందన్నారు. మహిళ సంఘాలు మంచి లాభాలు వచ్చే వ్యాపారాలు నిర్వహించి అభివృద్ధి చెందాలన్నారు. కొత్త ఆలోచనలతో మహిళలు ముందుకు వెళ్లాలన్నారు. మహిళా సంఘాలకు రుణాలు బ్యాంకు లింకేజీ స్వయం ఉపాధి పథకాల గ్రౌండింగ్ తదితరు అంశాలపై మాట్లాడారు. వచ్చే ఏడాది కాలంలో మహిళలు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా మహిళా సంక్షేమం కోసం స్వయం ఉపాధి పథకాలు ప్రణాళికలు సిద్ధం చేయాలని, గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని, ఈ ఏడాది కన్నా వచ్చే సంవత్సరం ఇంకా మెరుగైన అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అందుకు స్వయం ఉపాధి పథకాల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలనిఅన్నారు .జిల్లాస్థాయి మండల స్థాయి గ్రామ స్థాయిలలోప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. త్వరలో జరగనున్న నియోజకవర్గ ప్రత్యేక మహిళా సమైక్య సమావేశంలో వడ్డీ రాయితీ చెక్కులు పంపిణీ , బ్యాంకు రుణాలు పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి స్వయం సహాయక సంఘం మహిళా కనీసం పదవ తరగతి చదివేల చూడాల్సిన బాధ్యత జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది పై ఉందన్నారు. ప్రస్తుతం ఓపెన్ పదవ తరగతి మరియు ఇంటర్ అడ్మిషన్లు జరుగుతున్నందున స్వయం సహాయ సంఘాలు మహిళలు పెద్ద ఎత్తున అడ్మిషన్ పొందేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది ఏపిఎమ్ , డీపీఎంలు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ డి ఆర్ డి ఓ జ్యోతి జిల్లా సమైక్య ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ , ఏపీఎం లు ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల కోసం 320 దరఖాస్తులు

తహసీల్దార్ శ్రీనివాస్ చారి




**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూలై 07:** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు అయ్యేలా చూస్తామని కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు. కొల్చారం తహసీల్దార్ కార్యాలయంలో మీడియా సమావేశం లో సోమవారం శ్రీనివాస్ చారి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం 320 దరఖాస్తులు వచ్చాయని, గ్రామ స్థాయిలో ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేసి అర్హులైన వారికీ అందజేస్తామన్నారు. పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 320 దరఖాస్తులలో ఇప్పటి వరకు 170 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మిగితా దరఖాస్తులను రెండు, మూడు రోజుల్లో పరిష్కరించి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని అన్నారు.

## అదనంగా ఫీజు వసూలు చేస్తే చర్యలు

మీ సేవా నిర్వాహకులకు తహసీల్దార్ హెచ్చరిక



**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూలై 07:** ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం మీ సేవ సిబ్బంది డబ్బులు తీసుకోవాలని, అధికంగా ఫీజు వసూలు చేస్తే సదరు మీసేవ కేంద్రంపై తగిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాస్ చారి హెచ్చరించారు. సోమవారం విలేకరుల తో తహసీల్దార్ అయన కార్యాలయం లో మాట్లాడుతూ విద్యార్థుల నుంచి నిర్ణీత ధరల కంటే అధికంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తనకు సమాచారం అందిందన్నారు. ప్రస్తుతం జనన, మరణ, కులం, ఆదాయం, నివాసం, భూములకు సంబంధించి మ్యుటేషన్లు, పాస్పుస్తకాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు.. ఇలా ప్రతీ దాని కోసం 'మీ సేవ' గడప ప్రతి ఒక్కరు తొక్కాల్సిందే నని అన్నారు.దాదాపు 275 రకాల సేవలందిస్తున్నారు. మండల పరిధిలో 5 మీసేవ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించిన కార్యకలాపాలు సాగుతుండగా, ఆ తర్వాత ధ్రువీకరణ అప్లికేషన్లు అధికంగా ఉంటున్నాయి. అధిక వసూళ్లను అరికట్టేందుకు రాష్ట్రప్రభుత్వం ఇటీవల క్యూర్ కోడ్ ద్వారా ఆన్లైన్ చెల్లింపులు విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందన్నారు.ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పలు రకాల సేవలను ప్రజలకు పారదర్శకంగా, సులభంగా, వేగంగా అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేసిందని నిర్వాహకులు ఇష్టారాజ్యం వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ హెచ్చరించారు.

## గంజాయి అమ్మకాలపై పోలీసుల ఉక్కుపాదం

గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు రిమాండ్

-డిఎస్పి నరేందర్ గౌడ్

-సిఐ రంగాకృష్ణ,

-ఎస్సై శివానందం



**తూప్రాన్ ప్రజా జ్యోతి జూలై 7.** తూప్రాన్ మండలం పోతరాజపల్లి గ్రామ శివారులోని హనుమాన్ వెంచర్ లో ఎనిమిది మంది వ్యక్తులు గంజాయి కి బానిసై గంజాయిని సేవించేందుకు తెచ్చుకుంటూ దాన్ని వ్యాపారంగా మలుచుకొని ఇతరులకు విక్రయాలు చేస్తున్న ఆరుగురు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకున్నట్టు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోతరాజపల్లి గ్రామ శివారులోని హనుమాన్ వెంచర్ లో గంజాయి క్రయవిక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు తూప్రాన్ ఎస్ఐ శివానందం తన సిబ్బందితో సోమవారం గంజాయి ముఠాపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులు తుమ్మల ప్రశాంత్, బోసు కనకరాజు, బీహార్ రాష్ట్రానికి చెందినా సంతోష్ పాశ్వాన్, హరి రామ్ హీరా, హిరకుమార్ మరియు ఇద్దరు బాలురు లక్ష్మణ్ గ్రామం కిస్టాపూర్ అని ఆయన తెలియజేశారు. వారి నుండి 260 గ్రాముల గంజాయి ని, (5) సెల్ ఫోన్ లని, రెండు టూ వీలర్ వాహనాలని మరియు 3,000 రూపాయల నగదు స్వాధీనపర్చుకొని నిందితులని రిమాండ్ కి తరలించినట్టు ఆయన తెలిపారు.ఇట్టి కేసులో ప్రతిభ కనబరిచిన ఎస్సై శివానందం, సీఐ రంగా కృష్ణ, మరియు తూప్రాన్ సిబ్బందిని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అభినందించారు.